సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లికి చెందిన క్రాంతికుమార్‌కు రూ. 3.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

నేడు జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి నిర్వహిస్తామని, ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జోనల్ అధికారులు తెలిపారు. మూసాపేటలోని జోన్ కార్యాలయంలో నేడు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కొనసాగుతుందన్నారు. జడ్సీ అపూర్వ్‌చౌహాన్, అధికారులు ఉంటారని, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించుకునేందుకు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో ప్రజావాణి కొనసాగుతుందని డీసీలు కృష్ణయ్య, వంశీకృష్ణ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలోని విద్యుత్ లైన్లలో మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చైతన్య తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివేకనంద నగర్ వెంకటేశ్వరస్వామి టెంపుల్, వివేకనంద నగర్ కాలనీ, శుభోదయ కాలనీ, ఏఎస్ రాజు నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

ఐకమత్యానికి ప్రతీక వనభోజనాలు

వాసవి కన్యకా పరమేశ్వరి వనభోజన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

గౌడశెట్టి బలిజ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహాబేగం

దుండిగల్, నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం పలుచోట్ల కార్తిక మాసం వనభోజన మహోత్సవాలు జరిగాయి. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట్‌లోని బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో వాసవిక న్యకా పరమేశ్వరి వనభోజన మహోత్సవంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులబంధులందరూ ఒకచోటకు చేరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ పాల్గొన్నారు.

● నిజాంపేట కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని కౌసల్య కాలనీలో మున్నూరుకాపు సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన కార్తిక మాస వనభోజన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. వనభోజన మహోత్సవాలతో ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మికం, ఆరోగ్యం, ఆనందంతో పాటు స్నేహానుబంధాలను పెంపొందిస్తుందన్నారు.

● హెచ్ఎంటీ కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో కాపుసేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వనభోజన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. వనమహోత్సవంలో పాల్గొన్న కాపు కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో ఆయా కులాల ప్రజల్లో ఐక్యత పెంపొందుతుందన్నారు.

కాపుసేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కార్తిక వన మహోత్సవం

అల్లాపూర్ : గౌడ శెట్టి బలిజ కుల సంఘం ఆధ్వర్యంలో అల్లాపూర్ బ్యాంకు కాలనీలో ఆదివారం నిర్వహించిన కార్తిక వనభోజనాల మహోత్సవం సందడిగా సాగింది. అల్లాపూర్ పరిసర ప్రాంతాలకు చెందిన గౌడ శెట్టి బలిజ కుల సంఘాల నాయకులు కుటుంబసభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహాబేగం, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌడశెట్టి అధ్యక్షుడు యాండ్ర సింహాద్రి, ప్రధాక కార్యదర్శి గుడాల సూర్యప్రకాశ్, కోశాధికారి కోళ్ల సత్యం, కార్యనిర్వాహక అధ్యక్షుడు చిటికెన వంశీప్రసాద్,రెడ్డి వేణు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు శీలం చంద్రమోహన్, వాసంశెట్టి గోపి కృష్ణ, కట్టా పెద్ది రాజు, పంపన రాఘవేంద్ర, గుబ్బల అర్జున్ రావు, యాగ్రేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సన్మానిస్తున్న వీఎమ్ఆర్ కాపు సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 17 : ఐకమత్యానికి ప్రతీకగా వనభోజనాలు నిలుస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం చింతల్ హెచ్ఎంటీ కాలనీలో పీఎమ్ఆర్ కాపు సేవా సమితి, చింతల్ శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా వనమహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇలాంటి వేడుకలు కుటుంబాల పటిష్టతకు బలాన్ని చేకూరుస్తాయన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా వన సమారాధన

మియాపూర్ : నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదిత్యనగర్‌లో చతుర్థ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్తలు డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, డాక్టర్ ఎన్. అనంతలక్ష్మి హాజరై కార్తీక మాస విశిష్టత, హిందూ సంప్రదాయాల గొప్పదనం వివరించారు. రుద్రాభిషేకం, సామూహిక వ్రతాలు, దీపాలంకరణ అనంతరం అన్న సంతర్పణ చేపట్టారు. కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి, సుబ్బరాయశర్మ, శ్రీనివాస్, సుధాకర్, నర్సింహారావు, కరుణాకర్, శంకర్ ,శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, భువనేశ్వరి , రమణి, కల్యాణి, బాల పరమేశ్వరి, పార్వతి, ఛాయాదేవి, మూర్తి, కులకర్ణి రాఘవరావు పాల్గొన్నారు.

కౌసల్య కాలనీ కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ..

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం, ఆరోగ్యం సిద్ధిస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీలో నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెడరేషన్ కప్, బ్లూవేవ్స్ అక్వాటిక్స్ చాంపియన్ షిప్ – 2024 పోటీలు నిర్వహించగా ఎమ్మెల్సీ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్విమ్మింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ పాల్గొన్నారు.

- దుండిగల్

సంక్షేమ సంఘాలు సహకరించాలి

నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను సన్మానించిన నూతన సంక్షేమసంఘం సభ్యులు

దుండిగల్ : సంక్షేమ సంఘాల సభ్యులు సమస్యల పరిష్కారానికి పాటు పడాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ – 3కి చెందిన నూతన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. మేయర్ దంపతులు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మేయర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ సీహెచ్.మహేశ్, వైస్ ప్రెసిడెంట్, జి. కృష్ణ, జనరల్ సెక్రటరీ కె.మల్లేశం, జాయింట్ సెక్రటరీ పి.కవిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.బాలయ్య, ట్రెజరర్ కె.లలిత పాల్గొన్నారు.



కార్తిక మాసాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్‌లోని వాకర్స్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో పటేల్‌కుంట పార్కు, వివేకానంద అపార్ట్‌మెంట్‌లో ఆదివారం నిర్వహించిన పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు పాల్గొన్నారు.

– మియాపూర్

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నృత్యకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతోత్సవాన్ని పురస్కరించుకుని వారి శిష్య బృందం నృత్య ప్రదర్శనలతో నివాళులర్పించారు.

- కొండాపూర్

రామోజీ..పత్రికా విలువల శిఖరం

ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో వివేకానందనగర్ డివిజన్‌లోని వివేకానందనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీ జయంతిని పురస్కరించుకుని సంస్మరణ సభ నిర్వహించారు. వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాంధీ మాట్లాడుతూ.. పత్రికా విలువలకు రామోజీ ఓ శిఖరంలా వ్యవహరించారని, తరతరాల పాత్రికేయానికి స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. సమావేశంలో కిలారు దిలీప్, ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, షేక్ షాజహాన్, చెన్నమనేని స్రవంతి, సత్తూర్ శిరీష పాల్గొన్నారు.

- మియాపూర్

గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లో జరిగిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రార్థనలు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ తారకరామ్ నగర్‌లో మైనార్టీ నాయకుడు సమ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం గ్యార్వీ షరీఫ్ వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పాల్గొని ప్రార్థనల అనంతరం అన్న సమారాధన చేపట్టారు. రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, కరీం, జగదీశ్, ఖాజా, శివ,సంతోష్, రహ్మాన్, యాకూబ్‌య, సంపత్, సలీం పాల్గొన్నారు.

- మియాపూర్

గ్రూప్ - 3 పరీక్షా కేంద్రాల పరిశీలన

గ్రూప్– 3 పరీక్షా కేంద్రంలో అభ్యర్థుల హాజరు వివరాలు పరిశీలిస్తున్న మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

గ్రూప్–3 ఎగ్జామ్ రాసేందుకు వచ్చిన యువతిని ఐడీపీఎల్ నుంచి బాలానగర్ పరీక్ష కేంద్రానికి పోలీస్ వాహనంలో తరలిస్తున్న సీఐ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 17 : కూకట్‌పల్లిలో గ్రూప్– 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు. ఆదివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–3 పరీక్ష కేంద్రాలైన కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవినాశ్ డిగ్రీ కళాశాలను సందర్శించి పరీక్షల తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లి ఏర్పాట్లు, తీసుకున్న జాగ్రత్తలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామి పాల్గొన్నారు.

శభాష్ సీఐ..ప్రసంసలు

దుండిగల్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ ఆదివారం గ్రూప్ – 3 ఎగ్జామ్ రాసేందుకు వచ్చిన ఓ యువతికి అందించిన సహాయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గ్రూప్–3 పరీక్షలు మొదలైన నేపథ్యంలో ఓ యవతి తనకు కేటాయించిన సెంటర్‌ను గమనించకుండా కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని ఐడీపీఎల్‌లోని గౌతమి కళాశాల పరీక్ష కేంద్రానికి వచ్చింది. హాల్‌టికెట్ నంబర్ పరిశీలించుకోగా కనబడలేదు. ఆందోళనకు గురైన ఆమె మరోసారి హాల్‌టికెట్‌ను పరీక్షించగా.. బాలానగర్‌లోని గీతాంజలి కళాశాల సెంటర్‌లో ఉన్నట్లు గుర్తించింది. సమయం దగ్గర పడుతుండటంతో ఎలావెళ్లాలో తెలియక మదన పడుతుండగా, విధుల్లో ఉన్న జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ గమనించి విషయాన్ని ఆరా తీశారు. సమయం తక్కువ ఉండటంతో పోలీస్ వాహనంలో ఎక్కించుకుని సమయానికి పరీక్షా కేంద్రం వద్దకు తీసుకెళ్లారు.

కార్తిక మాసాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధి అన్నపూర్ణ ఎన్క్లేవ్‌లోని శ్రీలక్ష్మీ గణపతి దేవాలయ సముదాయంలో నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవ మేళలో చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి పాల్గొని దీపారాధన చేశారు.

- కొండాపూర్

సమస్యల పరిష్కారానికి కృషి

కోకానట్ గ్రో అసోసియేషన్ ప్రతినిధులు కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారంపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు . డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

- మియాపూర్

శివాలయంలో విగ్రహావిష్కరణ

బాలానగర్, నవంబర్ 17 : హస్మత్‌పేట అంజయ్యనగర్ శివాలయంలో స్వామివారి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆదివారం తెలంగాణ రజక సాగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హాజరయ్యారు. ఆయన స్వామి వారి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రజక సాగర సంఘం అధ్యక్షుడు బాలయ్య, సత్యనారాయణ, కొండయ్య, రాములు, వెంకటయ్య, చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా

కుత్బుల్లాపూర్, నవంబర్17 : జీడిమెట్ల డివిజన్ పరిధిలో కొద్దిరోజులుగా తాగునీటి సరఫరాలో పూర్తిగా అధికారయంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై నిరసిస్తూ నేడు (సోమవారం) ఉదయం ఐడీపీఎల్ జలమండలి కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, ఎంఎన్‌రెడ్డినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదుల సంపత్‌గౌడ్ పిలుపునిచ్చారు. కొద్ది రోజులుగా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, దీని ద్వారా స్థానికంగా నీటి కోసం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ చేపట్టే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఓటర్ నమోదు కార్యక్రమం

కుత్బుల్లాపూర్, నవంబర్ 17 : అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని సంకల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబుద్దుల సతీశ్‌సాగర్, బీజేపీ నియోజకవర్గ కో – కన్వీనర్ పొత్తూరి శివాజీరాజ్ కోరారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీలో 12, 13 వార్డులో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కాస్కేడ్ గ్రీన్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి ఆత్మబంధు, కోశాధికారి రాధాకృష్ణ, సంకల్ప్ ఫౌండేషన్ కోశాధికారి ఉప్పరి మహేందర్, సభ్యులు రాజేశ్, విశాల్, మాధురి పాల్గొన్నారు.

18 నుంచి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు

దుండిగల్, నవంబర్ 17 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట్ సతీశ్ నగర్‌లోని శ్రీ పార్వతిదేవి కైలాసనాథ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 18 (సోమవారం) నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ముఖ్య అతిథులుగా చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, చంద్రశేఖర శివాచార్య మహాస్వాములు విచ్చేయనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు విలపర్తి లక్ష్మీ శ్రీనివాసశర్మ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 5 గంటల నుంచి గణపతి పూజతో పూజలు ప్రారంభమవుతాయని, మధ్యాహ్నం 1 గంటకు భక్తులకు అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. 2 గంటలకు డా.చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, చంద్రశేఖర శివాచార్య మహాస్వాములు, శివయోగి శివాచార్య స్వాములచే ప్రవచనములు ఉంటాయన్నారు.

అయ్యప్పమాలాధారులకు అన్నప్రసాద వితరణ

అయ్యప్ప మాలాధారులకు 17 నుంచి డిసెంబర్ 28 వరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఫతేనగర్ శివాలయంలో ధర్మశాస్త్ర అయ్యప్ప మండల కాలదీక్ష ప్రారంభమవుతున్న సందర్భంగా ఫతేనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించారు. కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, శేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, విజయ్, మూర్తి, సత్యనారాయణ, మధు, సుదేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

- బాలానగర్

IN THE COURT OF HON'BLE I ADDL DISTRICT JUDGE CUM I ADDL FAMILY COURT MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
FCO.P. No, 388 of 2024
Bewteen:
Smt. REETA SAHARIYA, W/o K. Neeraj Thakur D/o. K Om Prakash, R/o. H.No. 33-17/3, Officers Colony, R.K.Puram, Medchal Malkajgiri ... Petitioner
And
K. NEERAJ THAKUR, S/o K Raju Thakur, R/o. H.No. 2-62/7/4, Gagilpur Block, 1 to 3, Qutubullapur, Ranga Reddy Dist. ... Respondents
To,
K. Sridhar,
You are required to appear in this court on 06.12.2024 at 10.30 in person or by pleader duly instructed to answer all material question if you fail to appear you will be set ex - party and order will be passed accordingly.
"By Order of the Court"
Anil Kumar Kohli, Advocate
E-57, Sainikpuri, Secunderabad-500 094,
Mobil: 9866359047